ప్రజాశక్తి

శనివారం 16 ఆగస్టు 2025 5 అనంతపురం





79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ ఎస్పీ జగదీష్ తదితరులు



జిల్లా అభివృద్ధి సందేశాన్ని విన్పిస్తున్న మంత్రి కేశవ్

స్వర్ణ అనంతగా మారుద్దాం

- ◆ అగ్రస్థానం కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం
- ◆ సంక్షేమం.. అభివృద్ధి రెండుకళ్లుగా కూటమి పాలన
- ◆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ◆ పోలీసు పరేడ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ◆ ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- ◆ ఉత్తమ అధికారులకు అవార్డులు

అక్షర క్రమంలో ముందున్న అనంతను అభివృద్ధిలోనూ అగ్రభాగాని నిలిపి, స్వర్ణ అనంతగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేద్దామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఉదయం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి మంత్రి కేశవ్ పతాకావిష్కరణ చేశారు. పరేడ్ కమాండర్‌తో రాష్ట్రీయ సెల్యూట్‌ను మంత్రి స్వీకరించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలను తిలకించారు. ఉద్యోగ బాధ్యతల్లో విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, జిల్లా జడ్జి భీమారావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి కేశవ్ తన సందేశం ద్వారా తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కులం, మతం, పార్టీలకతీతంగా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా, విజన్ 2047తో స్వర్ణ అనంతపురం లక్ష్యంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సూపర్-6 పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఇప్పటికే దాదాపు 99 శాతం అమలు చేయడమే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకెళుతున్నామన్నారు.

చరిత్రలో ఎన్నడు లేని విధంగా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు అభివృద్ధి పనులను రూ.3,850 కోట్లతో చేపట్టామన్నారు. ఈ సీజన్లోనే వంద రోజుల్లోనే కాలువ వెడల్పు పనులను పూర్తి చేశామన్నారు. చెరువులకు నీరిచ్చి రెండు పంటలకు నీరందిస్తామన్నారు. హెచ్ఎల్‌సి కాలువకు సంబంధించి రూ.33కోట్లతో 11 అత్యవసర పనులను చేపట్టామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు కోసం స్త్రీశక్తి పథకంను ఆగస్టు 15న ప్రారంభించామన్నారు. వాట్సాప్ గవర్నెన్ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. పేదరిక నిర్మూలనకు పి-4ను తీసుకొచ్చామన్నారు. జిల్లాకు ఆయువుపట్టు అయిన వ్యవసాయం, అనుబంధ రంగాలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నా మన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడత నిధులు విడుదల చేశామన్నారు. ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నా మన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద 26 క్యాటగిరీల్లో పింఛన్ మొత్తాన్ని ఒకేసారి పెంచి ప్రతినెలా 1వ తేదీనే ఉదయం 7 గంటలకే పింఛన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి రూ.4వేలు ఇస్తున్నామన్నారు. చేనేతల కుటుంబాలకు అండగా ఉండేందుకు ఏడాదికి రూ.25వేల సహాయం, నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. డీజీ లక్ష్మీ ఆటో కియోస్కోస్ ఏర్పాటు చేసి జిల్లాలో 210 సిఎస్‌సి సెంటర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం.ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమం కోసం రుణాలు అందిస్తున్నామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద 6.60లక్షల మందికి ప్రతి నెలా క్రమం తప్పకుండా రేషన్ పంపిణీ చేస్తున్నామన్నారు. 8.11లక్షల గ్యాస్ సిలిండర్లను అర్హులైన వినియోగదారులకు సరఫరా చేసి రూ.74 కోట్లను ఉచిత గ్యాస్ పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో వేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతినెలా జాబ్ మేళాను నిర్వహించి ఇప్పటివరకు 26,639 మంది నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఉద్యోగాలు కల్పించామన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రూ.123 కోట్లతో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. జిల్లాలో 9,711 గృహాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రీ సర్వేకు సంబంధించి జిల్లాలో 198 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి 5,502 అర్జీలు స్వీకరించి పరిష్కరించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్



సాంస్కృతిక ప్రదర్శన చేసిన చిన్నారులకు ప్రశాంసాపత్రాన్ని అందిస్తున్న మంత్రి



మొదటి బహుమతి సాధించిన కార్పొరేషన్ శకటం

నగర పాలక సంస్థ శకటానికి ప్రథమ బహుమతి

తమ పరిధిలోని నిర్వహిస్తున్న వివిధ పనులను తెలియజేస్తూ శకటాలద్వారా ఆయా ప్రభుత్వ శాఖల విభాగాలు శకటాల ద్వారా ప్రదర్శన చేశారు. ఇందులో అనంతపురం కార్పొరేషన్ శకటానికి ప్రథమ బహుమతి, గృహ నిర్మాణ శాఖకు ద్వితీయ, వైద్య ఆరోగ్య శాఖకు తృతీయ బహుమతి లభించింది.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కతి కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు దేశభక్తి గీతాలు నత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. కురుగుంట కస్తూర్బా బాలికల విద్యాలయం, కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, గార్లదిన్నె కస్తూరిబా బాలిక విద్యాలయం, గొల్లపల్లి మిస్టీ స్ఫోరి ఎలైట్ పాఠశాల, కళ్యాణదుర్గం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అనంతపురం విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, రక్ష ప్రైమరీ స్కూల్ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.



త్రివర్ణ పతాకంతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

అత్తింటి ఆరళ్లకు గర్భిణి బలి



మృతి చెందిన శ్రావణి (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

'అత్తింటి వేధింపులు.. పోలీసుల నిర్లక్ష్యం.. పెద్దమనుషుల పంచాయితీలు వెరసి రెండు నెలల గర్భిణి ఆత్మహత్యకు దారి తీశాయి'.. ఈ సంఘటన కళ్యాణదుర్గం పట్టణంలో విషాదం నింపింది. వివరాలు.. పట్టణానికి చెందిన నాగరాజు, రామాంజనమ్మ దంపతుల నాల్గో కుమార్తె శ్రావణి(22)ని మూడేళ్ల క్రితం పట్టణంలోని గుండ్లప్పదొడ్డి కాలనీకి చెందిన బోయ శివన్న, కరెమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాసులుకు ఇచ్చి వివాహం చేశారు. వారికి రెండేళ్ల కూతురు పర్ణిత ఉంది. వివాహ సమయంలో కట్న కానుకలు ఇచ్చారు. 6 నెలల నుంచే భర్త, అత్తమామలు అదనపు కట్నం, ఇతర విషయాల్లో శ్రావణిని వేధించసాగారు. ఈ విషయంపై ఆమె పలుమార్లు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పెద్ద మనుషులు పంచాయితీలు చేసినా ఫలితం లేకపోయింది. చివరకు శ్రావణి తన బిడ్డకు న్యాయం చేయాలని, పోలీసుల నిర్లక్ష్యం, భర్త, అత్తమామల వేధింపులను ఎండగడుతూ వాయిస్ మెసేజ్‌లు రికార్డు చేసి పుట్టినింట్లో ఎవరూలేని సమయంలో గరండాకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గురువారం రాత్రి శ్రావణి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి, నిందితులను అరెస్టు చేయడంలో పట్టణ పోలీసులు నిర్లక్ష్యం వహించినట్లు సమాచారం. ఓ వైపు రాజకీయ ఒత్తిళ్లు, మరోవైపు మధ్యవర్తుల దుప్పటి పంచాయితీలతో మధ్యాహ్నం 3 గంటలైనా పోస్టుమార్టం చేయించలేదు. దీంతో మృతురాలి బంధువులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోగా శ్రావణి బిడ్డకు న్యాయం చేస్తామని, కేసు విషయంలో చూసుకుని పోవాలంటూ మధ్యవర్తులు దుప్పటి పంచాయితీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

కన్నీరు తెప్పిస్తున్న వాయిస్ మెసేజ్ : 'పోలీసోళ్లే నా చావుకు కారణమం.. నేను వెళ్లిపోయాక నా బిడ్డకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నా.. ప్రభుత్వంలోని కొందరు పెద్ద మనుషులు ఇందుకు కారకులు.. భర్త శ్రీనివాసులు, అత్త కరెమ్మ, మామ బోయ శివన్న దుర్మార్గపు చర్యలపై ఆత్మహత్య చేసుకునే ముందు శ్రావణి చేసిన వాయిస్ మెసేజ్ రికార్డులు అందరి కంట కన్నీరు తెప్పిస్తున్నాయి. ఈ వాయిస్ మెసేజ్‌లు సోషియల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ కేసును ఎస్పీ జగదీష్ తీవ్రంగా పరిగణించి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. దీంతో అప్పటి దాకా నాన్చుడు ధోరణితో ఉన్న పోలీసులు, డీఎస్పీ రవిబాబు ఆఘమేఘాలపై మధ్యాహ్నం 3 గంటలకు ప్రెస్‌మీట్ పెట్టి శ్రావణి ఆత్మహత్యకు భర్త, అత్త, మామలే కారకులని, వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త రంగయ్య సంఘటనా స్థలానికి వెళ్లి శ్రావణి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె తల్లిదండ్రులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శ్రావణి తల్లి మాట్లాడుతూ వివాహమైన 6 నెలల నుంచే మా కుమార్తెను పలు రకాలుగా చెప్పుకోలేనంతగా వేధించారని వాపోయింది.



పోలీసు స్టేషన్ వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు

శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-శింగనమల

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో ఎస్సీ దళితలకు సంబంధించిన శ్మశాన స్థలం సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నల్లప్ప పాల్గొని మాట్లాడారు. నిదనవాడ గ్రామంలో దళితులకు శ్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నా వీరి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో హెచ్ఎల్సీ చివరి ఆయకట్టు సలకంచెరువు వరకు సాగునీరు అందించాలన్నారు. సూపర్-6ను అర్హులందరికీ అందించాలన్నారు. అనర్హత పేరుతో వికలాంగుల పింఛన్లను తొలగించరాదన్నారు. ఏకులనాగేపల్లి గ్రామానికి రోడ్డు వేయాలన్నారు. తరిమెల గ్రామ రోడ్డును మరమ్మతు చేయాలన్నారు. ఉపాధి పని దినాలు పెంచి, పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారంపై అధికారులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామాంజనేయులు, జయరాముడు, సూర్య ప్రకాష్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, ధనాంజనేయులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మేకల పెద్దన్న పాల్గొన్నారు.

'స్త్రీ శక్తి'తో మహిళకు ఆసరా

మంత్రి పయ్యావుల కేశవ్ - అనంతలో ఉచిత బస్సుప్రయాణం ప్రారంభం



అనంతపురం ఆర్టీసీ డిపో వద్ద బస్సును ప్రారంభిస్తున్న మంత్రి కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం మహిళలకు ఆసరగా ఇస్తూ స్త్రీ శక్తి పథకం పేరుతో సూపర్ సిక్స్ హామీని అమలు చేసిందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్యం, పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం పట్టణం ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మీ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజుతో కలసి స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్నా ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేసవనాయుడు, ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక శక్తికి తోడ్పాటు 'స్త్రీ శక్తి' : విప్ కాలవ

రాయదుర్గం : రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్వావలంబన, బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు 'స్త్రీ శక్తి' పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం పథకాన్ని సర్వీసును శుక్రవారం ఎమ్మెల్యే పట్టణంలోని రాణి సత్రం వద్ద ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 74 శాతం బస్సుల్లో మహిళలు, బాలికలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాయదుర్గం నుంచి అనంతపురం బయల్దేరిని ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, తోటి ప్రయాణికులతో కలిసి పట్టణంలో ప్రయాణించారు. తొలి రోజున అనంతపురం-ఉరవకొండ మార్గంలో ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కాలవ విజయలక్ష్మి, టిడిపి నాయకులు నాగరాజు, వెంకటేశులు, మహబూబ్ బాషా, పురుషోత్తం, హనుమంతు, భారతి, సంపత్ కుమారి, ప్రశాంతి, జ్యోతి, సుమలత, ఆర్టీసీ ఉద్యోగులు, మహిళలు, ప్రజలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్త్రీశక్తి పథకం మహిళలకు మరింత చేయుత ఇసుందని ఆర్డీఓ వసంతబాబు తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, డిపో మేనేజర్ రామచంద్ర, జడ్పీటీసీ ప్రభావతమ్మ, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి స్త్రీ శక్తి పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శింగనమల : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్త్రీశక్తి బస్సు పథకాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, నాయకులు పసుపుల శ్రీంమిరెడ్డి, కేసన్న, మాజీ సర్పంచు ఎస్.నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, ఓబుళపతి, పొడరాళ్ల రవీంద్ర, సాకే గంపన్న, పసులూరు రామకృష్ణారెడ్డి, ఎంఆర్‌పిఎస్ చిన్న ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయదుర్గంలో మహిళలతో కలిసి కాలవ ప్రయాణం



బికెఎస్‌లో ప్రారంభిస్తున్న ఎంపీ అంబికా, ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బందార్లపల్లిలో కొండ-చిలువ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని బందార్లపల్లి సమీపంలోని 15 అడుగుల కొండచిలువ స్థానికులకు కన్పించింది. గురువారం అటుగా వెళుతున్న వారికి రోడ్డు దాటుతూ కొండచిలువ కనిపించింది. వీరేపల్లి నుంచి బందార్లపల్లి మీదుగా ఉన్న రహదారిపై కొందరు కారులో వెళుతుండగా రోడ్డును దాటుతున్న కొండచిలువను చూసి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. అడవిజంతువును తిన్న కొండచిలువ రోడ్డును నిదానంగా దాటుతూ కనిపించింది. ఇక్కడి రైతులు కొందరు రాత్రివేళల్లో వేరుశనగ పంటను పందుల బెడద నుంచి కాపాడుకునేందుకు కాపల వస్తుంటారు. ఇలాంటి సమయంలో పెద్ద కొండ చిలువ కన్పించడంతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపై వెళ్తున్న కొండ చిలువ

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం : స్థానిక రుద్రంపేట బైపాస్‌లోని ఎటిపి-10 శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకృష్ణ, గోపికల అలంకరణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సుబ్బారెడ్డి, ఎఒ విజయ్‌క్రిష్ణన్, ప్రైమరీ ఇన్‌ఛార్జి సరిత, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి అమరావతి, పిఇటి శివప్రసాద్, ఆర్ట్, క్రాఫ్ట్ మధుకర్, డాన్స్ మాస్టర్ విష్ణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు



ఉత్తమ ప్రశంసాపత్రాలతో అనంతపురం కమిషనర్ బాలాస్వామి, కార్పొరేషన్ సిబ్బంది

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇటీవల సిఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలను దత్తత తీసుకున్నందుకు పురస్కారం లభించింది. ఈమేరకు శుక్రవారం అనంతపురంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో దగ్గుపాటి అశ్రితకు ప్రశంసాపత్రం అందుకుంది. అనంతరం ఎస్పీ జగదీష్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, తదితరులు అభినందించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో అశ్రితనుసన్మానించారు.

అలాగే జిల్లాలో మూడేళ్లుగా సక్షమ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్నియా ఆపరేషన్లు చేసి ప్రజలకు అత్యుత్తమమైన సేవలు అందించినందుకు అవార్డు వరించింది. ఈమేరకు అనంతపురంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌ఛార్జి కలెక్టర్ సక్షమ్ జిల్లా అధ్యక్షులు సుంకు వేణుగోపాల్‌కు పురస్కారాన్ని అందించారు.

అనంతపురం కార్పొరేషన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ కార్పొరేషన్ శకటానికి ప్రథమ బహుమతి కింద కమిషనర్ బాలస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహమ్మద్ షాకీర్, రెవెన్యూ ఆఫీసర్ విజయకుమార్, టౌన్ ప్లానింగ్ సీనియర్ అసిస్టెంట్ మురళీమోహన్, ఇంజినీరింగ్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఆశాబేగా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్‌రెడ్డి పురస్కారాలు అందుకున్నారు.

పుట్లూరు : మండల పరిధిలోని మడ్డిపల్లి సచివాలయంలో విలేజ్ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆనందప్రసాద్‌కు అవార్డు దక్కింది. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆనంద్‌ప్రసాద్‌తో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

నార్పల : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ సాగర్, ప్రాథమిక వైద్యశాలలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న అక్కులప్ప అవార్డులు అందుకున్నారు. ఈమేరకు అనంతపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆనంద్‌ప్రసాద్‌తో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

గుమ్మగట్ట : మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మూడు ఉత్తమ అవార్డులు వచ్చినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ తెలిపారు. తనతోపాటు పిహెచ్‌సిలో పని చేస్తున్న సూపర్‌వైజర్లు బయమ్మ, శాంతమ్మకు ఉత్తమ అవార్డులు వచ్చినట్లు తెలిపారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్‌తో పురస్కారాలను అందుకున్నారు.

ఉరవకొండ : వజ్రకరూరు మండలంలోని గంజికుంట గ్రామంలో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి సుధా మాధురికి ఉత్తమ పురస్కారం లభించింది. ఈమేరకు జిల్లాకేంద్రంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో ప్రశంసాపత్రం అందుకున్నారు.

గుత్తి : మండలంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు దక్కాయి. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కె.ఉమాదేవి ఉప కమిషనర్ నాగమద్దయ్య చేతుల మీదుగా, కార్మిక శాఖ సహాయ అధికారి బి.రవీంద్రనాథ్ ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.

ఉరవకొండ : మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులుగా పని చేస్తున్న పి.రాధిక అవార్డు అందుకున్నారు. ఈమేరకు అనంతపురంలో నిర్వహించిన వేడుకలోక్ల మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ పురస్కారాన్ని అందించారు.

అలాగే విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న స్టాఫ్‌నర్స్ ఎం.జయలక్ష్మికి అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

యాడికి : యాడికి తహశీల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు, గ్రామ సర్వేయర్ మౌలాలి రాజశేఖర్‌కు ఉత్తమ పురస్కారం లభించింది. ఈమేరకు అనంతపురంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రితోపాటు ఇన్‌ఛార్జి కలెక్టర్ పురస్కారాన్ని అందజేశారు.



ఉత్తమ ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కూతురు

బెలుగుప్ప : మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శివ అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎస్పీ జగదీష్ బాబుతో ఉత్తమ అవార్డును అందుకున్నారు. దీంతో బెలుగుప్ప పోలీస్‌స్టేషన్ సిబ్బంది, ఎస్ఐ రామదాసు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ షేక్షావలి జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, ఎస్పీ జగదీష్‌తో ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, స్థానికులు షేక్షావలిని అభినందించారు.

కళ్యాణదుర్గం రూరల్ : ఎస్సీ, ఎస్టీ సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.మోహన్ మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు.

కుందుర్పి : మంత్రి పయ్యావుల కేశవ్ నుంచి ల్యాబ్ టెక్నీషియన్ మధుబాబు, బెస్తరపల్లి పంచాయతీ కార్యదర్శి హరీష్, అప్పిలేపల్లి పంచాయతీకి చెందిన విఆర్ఒ బి.రాజశేఖర్ ఉత్తమ అవార్డులు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న గుమ్మఘట్ట వైద్యులు రమేష్



అవార్డు అందుకుంటున్న బెస్తరపల్లి పంచాయతీ కార్యదర్శి హరీష్



అవార్డు అందుకుంటున్న సక్షం జిల్లా అధ్యక్షులు



అవార్డు అందుకుంటున్న ఎంఎల్‌హెచ్‌పి సుధా మాధురి



అవార్డు అందుకుంటున్న గుత్తి అధికారి



అవార్డు అందుకుంటున్న మడ్డిపల్లి సర్వేయర్ ఆనందప్రసాద్



అవార్డు అందుకుంటున్న పెద్దవడుగూరు కానిస్టేబుల్ షేక్షావలి



అవార్డు అందుకుంటున్న వ్యవసాయ సహాయకులు పి.రాధిక



అవార్డు అందుకుంటున్న నార్పల ఎస్ఐ సాగర్

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రైతులకు అవసరమైన యూరియా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర శేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియా అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. అవసరమైన దానికంటే తక్కువ యూరియా బస్తాలు అందించడంతో రైతులు ఆందోళన చెందుతురన్నాన్నారు. దీనికితోడు ప్రభుత్వం రేషన్ విధానం ద్వారా ఆధార్ కార్డుకు రెండు బస్తాలే ఇవ్వడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గురువారం బొమ్మనహాల్, ఉద్దేహాల్, ఉంతకల్లు, గోనేహాల్ గ్రామాలు, కణేకల్ మండలంలో రైతులు యూరియా స్టాక్ లేదని వ్యవసాయ అధికారులు చెప్పడంతో రైతులు పనులు వదులుకుని ఎదురు చూడాల్సి వస్తోందన్నారు. రైతుకు ఆధార్ కార్డుకు రెండు బస్తాలు మాత్రమే ఇచ్చే విధానం రద్దు చేసి.. జిల్లాలోవ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన యూరియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వెరిఫికేషన్ పేరుతో పింఛన్ల తొలగింపు సరికాదు

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి హెచ్.రామయ్య

ప్రజాశక్తి-ఆత్మకూరు

వెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పింఛన్లు తొలగించడం సరికాదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి హెచ్ రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేటు డాక్టర్లతో వెరిఫికేషన్ చేయించడం వల్ల అర్హులైన వికలాంగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన వికలాంగులు అందరికీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన నితావసరాల ధరలకు అనుగుణంగా పింఛన్ మొత్తం పెంచాలని ఆందోళనలు చేస్తే స్పందించిన ప్రభుత్వం రూ.6వేలకు పింఛన్ పెంచిందన్నారు. అయితే రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్లను తొలగించడం అన్యాయన్నారు. వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి వికలాంగులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎం.ఓబులేసు, లక్ష్మీదేవి, నాగరాజు, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ..తప్పిన ప్రమాదం

పెద్దవడుగూరు : మండలంలోని విరుపాపురం ఎస్సీకాలనీ మీదుగా వెళ్లిన విద్యుత్ స్తంబాల నుంచి తీగ శుక్రవారం తెగిపడటంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. ఉదయం ఒక్కసారిగా ఇళ్లపై నుంచి కిందపడింది. ఆ సమయంలో అటుగా ఎవరూ రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఇళ్ల పైనుంచి విద్యుత్ తీగలు వెళ్లాయని, వెంటనే మార్చాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ తీగలను మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

గుత్తి : మండలంలోని తురకపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వెంకటేశ్వరరెడ్డి కుమారుడు, టిడిపి కార్యకర్త చంద్రహాసరెడ్డి కుటుంబాన్ని మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు. సోషల్ మీడియాలో చురుగ్గా వ్యవహరించే చంద్రహాసరెడ్డి నాలుగు రోజుల క్రితం జరిగిన రైలు ప్రమాదంలో మరణించాడు. దీంతో గుమ్మనూరు ఈశ్వర్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు ఆయన నివాసానికి వెళ్లారు. మృతుడి తండ్రి వెంకటేశ్వర రెడ్డి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి.సూర్యప్రతాప్, టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె.చౌదరి, నాయకులు బోయ శంకర్, హనుమంతురెడ్డి, నాగిరెడ్డి, స్టోర్ డీలర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకానికి గౌరవం ఎక్కడ..?

ప్రజాశక్తి-యల్లనూరు

ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే నేటి స్వాతంత్ర్య భారతం. అలాంటి స్వాతంత్ర్య దినోత్సవంలో త్రివర్ణ పతాకానికి కనీస గౌరవం ఇవ్వాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరం. మండల కేంద్రంలోని వెటర్నరీ ఆసుపత్రిలో పతాక ఆవిష్కరణకు స్తూపం లేకపోవడంతో పశువులకు వ్యాక్సిన్ వేసే షెడ్డుకు జాతీయ పతాకాన్ని కట్టి ఆవిష్కరించడం బాధాకరం. ఇది చూసిన స్థానికులు ముక్కున వేలేసుకుని వెళ్లడంతోపాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులే త్రివర్ణ పతాకాన్ని అగౌరవ పరచడంపై విమర్శలు వెళు వెత్తుతున్నాయి.



పశువుల షెడ్డుకు ఉన్న త్రివర్ణ పతాకం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని గణేనాయక్ భవన్‌లో మున్సిపల్ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపాలిటీలో కార్మికులపై రాజకీయ వేధింపులు, అధికార వేధింపులు, పని ప్రదేశాల్లో ఒకచోట చేసే పనిని మరోచోటకు మార్పులు చేయడం వంటికి కొనసాగుతున్నాయన్నారు. అలాగే చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించకపోవడం పనిభారం, కార్మికుల పెంచకపోవడం, పనిముట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టెక్నికల్ సమస్యల పేరుతో నాలుగేళుగా 28 మందికి కార్మికులకు వేతనాలు పడటం లేదన్నారు. అదనపు కార్మికులకు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కళ్యాణదుర్గం పురపాలక సంఘంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ అలిఖాన్ మహిళా కార్మికులపై వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అంతేగాకుండా 200 మంది పని చేయాల్సిన చోట కేవలం 40 మందితోనే పని చేయిస్తున్నారన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టలేదన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 29న నిర్వహించనున్న జిల్లా మహాసభలో చర్చించుకుని జిల్లావ్యాప్తంగా మరో పోరాటానికి సన్నద్ధం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి బత్తల ఆదినారాయణ, కమిటీ సభ్యులు సాకే తిరుమలేష్, ఎస్.లక్ష్మీనారాయణ, జగదీష్, మల్లేష్, గంగాధర్, వన్నూరుస్వామి, తిమ్మప్ప, ఎం.ఆదినారాయణ, మంత్రి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

17న యుటిఎఫ్ కార్యాలయం ప్రారంభం



నూతన భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ఉరవకొండ : ఉరవకొండలో నూతనంగా నిర్మించిన యుటిఎఫ్ కార్యాలయాన్ని ఈనెల 17న ప్రారంభించనున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి తెలిపారు. ఈమేరకు శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ గోపీమూర్తి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. కావున జిల్లావ్యాప్తంగా యుటిఎఫ్ నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సంజీవ, శేఖర్, ఆడిట్ నెంబర్ రాజశేఖర్, మండల నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ఉమాపతి, ఎర్రిస్వామి, జయరాములు, నాగరాజు, బండయ్య, వేణుగోపాల్, ప్రసన్న, శివ, రవి, పోతప్ప, శ్రీధర్, ఇస్లాంబాషా, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ డీఎస్సీ విజేతలకు చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న ఎంపి అంబికా

అనంతపురం : ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్షల్లో మొదటి 10ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్, వైస్‌ఛైర్మన్ దీప్ కిరణ్‌రెడ్డి, కార్యదర్శి రాయల్ రంగ, సహాయ కార్యదర్శి నాగశివ, సభ్యులు కుమార్, గాయత్రి, మహేంద్రధోని, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

గుత్తి : మండలంలోని తురకపల్లి గ్రామానికి చెందిన ఎ.లక్ష్మీదేవికి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కె.విజయ్ భరత్‌రెడ్డి ఆర్థికసాయం చేశారు. లక్ష్మీదేవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేది. దీంతో ఆమెకు వైద్య చికిత్సల కోసం రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో టిడిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించండి

మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలోని రైతులు చిరుధాన్యాల పంటలు సాగు చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. శుక్రవారం అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి చిరుధాన్యాల స్టాల్స్ పరిశీలిస్తున్న సమయంలో విత్తనాల పేర్లు ఆంగ్లంలో ఏర్పాటు చేయడంతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. రైతులు, యువతకు అర్థం అయ్యే విధంగా తెలుగులో విత్తనాల పేర్లు పెట్టాలని ఆదేశించారు. ఇదే సందర్భంలో చిరుధాన్యాలుకు ఆదరణ పెరుగుతోందన్నారు. కావున రైతులతో చిరుధాన్యాల సాగు పెంచేందుకు వ్యవసాయ శాఖ కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ పద్మలత, అల్తాఫ్ అలీఖాన్, రోజా పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకోట వేడుకలకు హాజరైన సర్పంచ్




ఢిల్లీ వేడుకల్లో సర్పంచు దంపతులు

గుత్తి : మండలంలోని యంగన్నపల్లికి చెందిన సర్పంచు భరత్‌కుమార్ ఢిల్లీలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకం నిధులతో యంగన్నపల్లి గ్రామ పంచాయతీలోని చెక్‌డ్యాముల పూడికతీతలు, సిసి రహదారులు నిర్మించడంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేశారు. దీంతో 4 రోజుల కిందట ఆయనకు వేడుకల్లో పాల్గొనాలని ఢిల్లీ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

తాగునీటి సమస్య పరిష్కారం

శింగనమల : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల కేంద్రం సమీపంలోని మరువకొమ్మ క్రాస్‌తోపాటు మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో నూతన బోరు వేసి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి చాకలి వెంకటేష్, విజయ్, నరేష్, మాజీ వైస్ ఎంపిపి మొండిపోగుల ఎర్రిస్వామి, జిల్లా ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎన్.విజయ్‌కుమార్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో సొసైటీ అభివృద్ధి



సొసైటీ ప్రెసిడెంట్, డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

అనంతపురం : ఎమ్మెల్యే పరిటాల సునీత, డైరెక్టర్లు, సొసైటీ రైతులు, సిబ్బంది సహకారంతో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని రాచానపల్లి సహకార సంఘం ప్రెసిడెంట్ పాముదాయి రఘు తెలిపారు. ఈమేరకు శుక్రవారం రాచానపల్లి సొసైటీలో ప్రెసిడెంట్‌గా రఘు, డైరెక్టర్లుగా కొడిమి నారాయణప్ప, చిన్నంపల్లి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని ప్రతి రైతుకూ సంక్షేమ పథకాలతోపాటు రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా తక్కువ వడ్డీకి రుణాలు అందజేసి రైతుల అభివృద్ధికి దోహద పడతామన్నారు. అనంతరం రఘును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.


సర్పంచి మోనాలిసా దంపతులకు సన్మానం



సర్పంచు మోనాలిసా దంపతులను సన్మానిస్తున్న అధికారులు

ఉరవకొండ : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్పంచు సంవాద్ కార్యక్రమంలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు అందుకున్న మోనాలిసా దంపతులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్‌కుమార్, ఎంఇఒలు ఎర్రిస్వామి, తిమ్మప్ప, వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, ఎంపిహెచ్ఇ ఒ గురుప్రసాద్, సిహెచ్ఒ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ నాగశంకర్, సుశీలమ్మ, సామాజికవేత్త బెంజిమెన్, శాలిని, శాంతివర్ధన్, ఎంపీ మల్లికార్జున, స్వరూప, సుకుమార్, కల్లూరు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


అనంతపురం అహుడా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ టిసి వరుణ్


గుత్తిలో జెండా ఎగురవేస్తున్న నాయకులు


పుట్లూరులో జెండాను ఎగురవేస్తున్న పుట్లూరు సిఐ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎల్ఆర్‌జి పాఠశాల అధ్యాపక బృందం

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు


స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని ఇస్తున్న గుంతకల్లు డిఆర్‌ఎం శ్రీనివాస్‌గుప్తా

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి బి.అనిత జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్య్ర సమరయోధుల పోరాట ఫలితమే నేడు స్వాతంత్య్ర ఫలాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ జి.వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్ అంజనేయులు, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కె.రామగోపాల్, ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇసి సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఆర్‌జి హైస్కూల్‌లో...

నగర సమీపంలోని ఎల్ఆర్‌జి హైస్కూల్లో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ కాశీశ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, రేవరెంట్ ఫాదర్ బొంతు ప్రసాద్, కరస్పాండెంట్ రేవరెంట్ ఫాదర్ శేఖర్, హెచ్ఎం సిస్టర్ లియా, బోధన సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎడిఫై వరల్డ్ స్కూల్‌లో...

నగర సమీపంలోని ఎడిఫై వరల్డ్ స్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్కూల్ చైర్మన్ చింతల కామేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నవీన్, ప్రిన్సిపాల్ జర్న ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం, ఇన్వెస్టిట్యూర్ సెరెమెనీ నిర్వహించారు.

ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో...

నగరంలోని ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇఒ సురేఖరాణి, నాబార్డ్ డిడిఎం అనురాధ, బ్యాంకు డీజీఎమ్స్, ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం సిటీ : ప్రభుత్వం మెడికల్ కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్‌సోనియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మెడికల్ కళాశాలలోని వివిధ కేడర్లలో ఉన్న 90 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించారు.

అనంతపురం : నగరంలోని 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పామిడి : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీస్ కాంప్లెక్స్ వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహం ఎదురుగా సిపిఐ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల కార్యదర్శి మల్లేష్, ముత్యాలు, శివ, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ రజాక్‌వలి, ఎస్ఐ ఈశ్వరయ్య, డాక్టర్ సందేష్, విఆర్ఒ జగదీష్, హైస్కూల్లో హెడ్మాస్టర్ అబ్బాస్, ఎంజెపి స్కూల్లో ప్రిన్సిపాల్ ఎఫ్బిబా, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల పరిషత్ అధ్యక్షురాలు, హేమలత, ఎంపిడిఒ లక్ష్మీనరసింహా, టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణస్వామి, టిడిపి అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి, వైస్ ఎంపిపి నీలిమ, ఎఒ నాగకృష్ణయ్య, శ్రీనివాసులు, ప్రభాకర్, ఇసి బబ్లూ, వెంకటేష్, ఓబుళపతి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : స్థానిక జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సంచాలకులు జీవి సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.గోపీనాథ్, ఒటిపి ఆరే డిప్యూటీ రిజిస్టర్ బి.దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని సిద్ధరాంపురం జెడిహెచ్ఎస్ స్కూల్‌లో ప్రతిభావంతులకు మాజీ జడ్పిటిసి కాటప్పగారి రామలింగారెడ్డి ఆర్థిక చేయూత అందించారు. ముందుగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీరజ, స్కూల్ కమిటీ చైర్మన్ లింగమయ్య, సిద్ధరాంపురం సాగునీటి సంఘం అధ్యక్షులు కలుగురి పెద్ద శివయ్య, మాజీ సర్పంచు నాగముని, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ సుబ్బయ్య, ఆర్టీసీ డ్రైవర్ ఆదెన్న, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న మాంటిస్సోరి ఎలీట్ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే అనంతపురంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణ సమీరా, ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే టిడిపి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, మండల నాయకులు, ఇన్‌ఛార్జిలు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.


జెఎన్‌టియులో జెండా ఆవిష్కరణ కార్యక్రమం

పామిడి : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1 అశ్వర్థమనాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, జింకల సంజీవకుమార్, టౌన్ కన్వీనర్ బొమ్మా మోహన్, కొట్టం మాలిక్, జనసేన ధను, బిజెపి రాజశేఖర్‌గౌడ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ అరుణకుమారి, ఎంపిపి నాగేశ్వరరావు, జడ్పిటిసి నాగరత్నమ్మ, ఎంపిడిఒ మమతాదేవి, మేజర్ పంచాయతీ సర్పంచు సుప్రియ, డిప్యూటీ ఎంపిడిఒ శైలజారాణి, కార్యదర్శి శ్యామల, విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి, వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి పాల్గొన్నారు.

మిత్ర పాఠశాలలో...

మండల కేంద్రంలోని మిత్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన సినీ ఫైట్ మాస్టర్లు రామ్‌లక్ష్మణ్ సోదరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని గోపి, గోపికల వేషధారుణలో చిన్నారులు అలరించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల కరస్పాండెంట్ మీనాక్షినాయుడు, ప్రిన్సిపాల్ శశికళ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని స్థానిక ఎల్ఎస్ఆర్ డబ్ల్యు, నేతాజీ, సరస్వతీ విద్యా మందిరం, పూజిత, ఉషోదయ పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి రామిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : గ్లోబల్ స్కూల్, కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలు, నృత్యాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నవభారత్ పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ, డిప్యూటీ లైబ్రేరియన్ పి.కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి.గోవిందప్ప, జిఎం బాషా, గ్రంథాలయాధికారి కిరణ్, రామాంజినమ్మ, జూనియర్ అసిస్టెంట్ జీవన, బాలచంద్ర, ముత్యాలమ్మ, ఉజ్జినేశ్వరి, శ్రీవిజయ, హేమమాలిని, ఇందిరమ్మ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్ద ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ పతాకాన్ని పాఠశాల జిఎం రామసుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ఆటలు, వ్యాసరచనలు, వకృత్వ పోటీల విజేతలకు బహమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఇఒ ప్రతాప్‌రెడ్డి, ఎజిఎం శంకర్‌నారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

గుంతకల్లు : పట్టణంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, కమిషనర్ నయిూమ్‌అహ్మద్, టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక రైల్వే క్రీడా మైదానంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం శ్రీనివాస్‌గుప్తా జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. తర్వాత జిఆర్పి, ఆర్పిఎఫ్, పోలీసులు, ఎన్‌సిసి విద్యార్థులు చేసిన గౌరవ వందనాన్ని డిఆర్‌ఎం స్వీకరించారు. ఈ సందర్భంగా రైల్వేలో జరిగిన అభివద్ధిపై జిఎం పంపిన సందేశాన్ని డిఆర్‌ఎం శ్రీనివాస్ గుప్తా వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.అదే విధంగా పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు నాయకులు స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పుట్లూరు : మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ వైస్‌చైర్మన్ సూరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో డిటి మహబూబ్‌బాషా, ఎఒ కాత్యాయని, సిఐ సత్యబాబు, డిప్యూటీ ఎంపిడిఒ శివప్రసాద్, ఎంఇఒ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గుత్తిలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో ఏడీజే బి. సాధుబాబు, సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీ విశ్వనాథ ఆచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే వారి వారి కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, కమిషనర్ బి.జబ్బార్‌మియా, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ రెహనా వాసీం సైదా, ఎంఇఒ డి.అశ్వనికుమారి, ఏపీఎస్పీడీసీఎల్ డిఇఇ సాయిశంకర్, ఎఇఇలు కె.మధుసూదన్ రావు, షఫీవుద్దీన్, మదరసా కరస్పాండెంట్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ హాక్, ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్ఐలు పి.గోపాల్, ఎం.అస్లాం బేగ్, సబ్ రిజిస్ట్రార్ మంజునాథ్‌యాదవ్, గ్రంథాలయాధికారి రామాంజనేయులు, ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా అధ్యక్షులు కె.అబుబాకర్, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, సి.విజయభాస్కర్, ఎన్.సుధాకర్‌నాయుడు, కె.నాగరాజు, రజాపురం బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జె. నాగజ్యోతి, పేరెంట్స్ కమిటీ ఛైర్‌పర్సన్ వరలక్ష్మి, పూర్వ విద్యార్థి లలితాచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉరవకొండతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచు మీనుగ లలిత, ఎంపిపి నరసింహులు, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎడిఎ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజన్ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అమర్, కొత్త రాయుడు, శేఖర్, కోటి, శీనా, ప్రసాద్, అనిల్, నాయుడు, ఖదీర్, లత, లక్ష్మి, నాజియా, పుష్ప, మౌనిక, మాధవి, మీనా, దివ్య, శారదా, జాహ్నవి, భానుబి, యశోద, తహ్రూన్, హేమ, శోభ, విజయలక్ష్మి, వరలక్ష్మి, శమీమ్, గైబున్నీసా, సుగుణ, అనిత, లావణ్య, సలీమ, పూజిత, షహీన్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం అహుడా కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అహుడా చైర్మన్ టిసి వరుణ్ జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం : అనంత భాష్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాష్యం రవివర్మ, ప్రిన్సిపాల్ ప్రణీత విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవ విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలు అసలైన స్వేచ్ఛ, స్వాతంత్య్రాన్ని చూస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముందుగా ఉదయం అర్బన్ టిడిపి కార్యాలయం వద్ద ఎంపి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తర్వాత మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుగ్గయ్య చౌదరి, కోనంకి గంగారామ్, ఈటె స్వామిదాస్, దళావాయి వెంకటనారాయణ, సుధాకర్‌యాదవ్, సాకే లక్ష్మీనరసింహా, సంగా తేజస్విని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒ కార్యాలయం ఆవరణలో జిల్లా అధికారిణి డాక్టర్ ఇబి దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖలో జిల్లావ్యాప్తంగా వివిధ ఆరోగ్య కేంద్రాల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణస్వామి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్‌రావు, ఎస్ఒ మహమ్మద్‌రఫీ, నాగరాజు, డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, పిఎం నాగన్న, కమలాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని సుభాష్‌రోడ్డులో ఉన్న అర్బన్ బ్యాంకులో చైర్మన్ జెఎల్ మురళీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తాడిపత్రి రూరల్ : వ్యవసాయ ఉపసంచాలకుల కార్యాలయంలో ఎడిఎ రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో విద్యార్థులకు పలు పోటీల్లో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఆంజనేయులు, ఎంపిఇఒలు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండలంలోని తహశీల్దార్, మండల ప్రజా పరిషత్, విద్యాశాఖ, పోలీస్‌స్టేషన్, తపాలా కార్యాలయం, సచివాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహశీల్దార్ ముని, ఎస్ఐ రామాంజనేయరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మనోహర్, విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు లోకేష్‌కుమార్, లైబ్రేరియన్ జయరాముడు, పోలీసులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక కోటా ఎంపిపి పాఠశాలలో హెచ్ఎం గిరిధర్‌రెడ్డి విద్యార్థులతో రుద్రమదేవి, భరతమాత వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు.

రాయదుర్గం : 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని ఆవులదట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతమాతకు విముక్తి కల్పిం చిన త్యాగధనులు, మహనీయులను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలన్నారు. అనంతరం ఆవులదట్లలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, పోలీస్ స్టేషన్‌లో సిఐ జయనాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శంకరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. సీనియర్ న్యాయవాది అనంతరామాచార్యులు తనయుడు శ్రీనాథ్ పదో తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన ఐదుగురు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. జామియా అన్వరూల్ ఉలూమ్ మదరసాలో కమిటీ అధ్యక్షుడు జిలాన్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. ఇంటర్‌లో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్ సత్యనారాయణమూర్తి నగదు బహుమతులు అందజేశారు. గాంధీ చౌక్ వద్ద సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. వైసిపి నియోజకవర్గ కన్వీనర్ మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌని ప్రతాపరెడ్డి తన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిస్సయ్య మిరాకిల్ చర్చి వద్ద పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

రాయదుర్గం రూరల్ : పంద్రాగస్టు సందర్భంగా మండలంలోని రేకులకుంట గ్రామ ఎంపిపి పాఠశాల స్థల దాత విరూపాక్షిరెడ్డిని హెచ్ఎం తిప్పేస్వామి ఆధ్వర్యంలో సన్మానించారు. పాఠశాలకు సర్పంచి ఎర్రిస్వామిరెడ్డి రూ.15వేల విలువచేసే మైక్ సెట్, ఎస్ఎంసి ఛైర్మన్ వీరేష్ రూ. 5వేల విలువ చేసే పది కుర్చీలు, తరగతి గదుల్లో వాల్ రైటింగ్ కోసం ఎంపిపి విద్యావతి రూ. 10వేలు విరాళం ఇచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాండురంగ, అగ్రికల్చర్ అసిస్టెంట్ హనుమంతరాయడు, ఉపాధ్యాయులు లక్ష్మి, శివశంకర్, జయకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్ : స్థానిక ప్రజావేదిక వద్ద మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మిదేవి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, కన్వీనర్లు వెంకటేశులు, శర్మాస్, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వైపి.రమేష్, బిక్కి గోవిందప్ప, తదితరులు జాతీయ జెండాను ఎగరవేశారు. వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వకర్త రంగయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, పోలీస్ సర్కిల్ కార్యాలయాల్లో సిఐ, ఎస్ఐలు జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, విద్యాలయాలల్లో స్కూల్ కమిటీ ఛైర్మన్లు జాతీయ జెండాలను ఎగరవేశారు. ప్రయివేట్ పాఠశాలల్లో వివిధ సాంస్కృక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక విశ్రాంత భవనంలో సదరు ఉద్యోగ సంఘం అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బొమ్మనహాల్ : మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మునివేలు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నబిరసూల్, ఎంపిపి కార్యాలయం వద్ద ఎంపిపి ఉమ, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ లక్ష్మిరెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సాయికుమార్, పశువుల ఆసుపత్రి వద్ద డాక్టర్ వెంకట్‌రెడ్డి, ఎంఇఒ కార్యాలయం వద్ద ఎంఇఒ ఈరన్న, బిసి హాస్టల్ వద్ద వార్డెన్ కుళ్లాయిస్వామి, జూనియర్ కాలేజ్‌లో లెక్చరర్ హనుమన్ నాయక్, ఐకెపి కార్యాలయం వద్ద పిఒ రామకృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ప్రతిభ ఇంగ్లీష్ మీడియం, జడ్పీ హైస్కూళ్ల విద్యార్థులు మువ్వన్నెల జెండా చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఇఒ బహుమతులు అందజేశారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని ఎస్.కోనాపురం జడ్పీ హైస్కూల్ టాపర్లు ముగ్గురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసినట్లు హెచ్ఎం చిత్రచేడు మల్లికార్జున తెలిపారు. భూదూరి దీక్షితకు మాజీ సర్పంచ్ దండు సత్యనారాయణ రూ. 2వేలు, లతాశ్రీకు నల్లమల రూ. 1500, శ్రావ్యకు రూ. 1116 అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ సోమశేఖర్, గ్రామస్తులు దండు తిప్పేస్వామి, మల్లికార్జున, ఉపాధ్యాయులు హరికృష్ణ, శివశంకర, ప్రసన్నలక్ష్మి, తిరుపాల్‌నాయక్, రమేష్, జయలక్ష్మి విద్యార్థులు, పాల్గొన్నారు.

కుందుర్పి : పొగాకు వ్యతిరేక సంతకాల ప్రచారం పోటీలో ఎనుములదొడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి తరుణ్ జిల్లా సాయి ఎంపికకు గర్వించదగ్గ విషయమని ఎంఇఒ తిప్పేస్వామి తెలిపారు. ఎనుములదొడ్డి పాఠశాలలో ఎంఇఒ తిప్పేస్వామి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఇదే పాఠశాల విద్యార్థులు పి.దివ్యశ్రీ, బేబీ శాలిని మండల స్థాయికి ఎంపికయ్యారు. వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు గంగాధర్, గోపాల్‌రెడ్డి, మల్లికార్జున, జయలక్ష్మి, శివకుమార్, రామ్మూర్తి, అనిల్‌కుమార్‌లను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచి మహదేవమ్మ, విజయ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎస్‌కెయులో పోస్టర్లను విడుదల చేస్తున్న విసి, ప్రొఫెసర్లు


తాడిపత్రిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ ఎడిఎ రవి


ఎడిఫై పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు